కథ

# ఈతరం పెళ్ళికొడుకు

## -రాఘవి

**"జయమ్మ గారూ!" బయటి నుంచి కేక వినిపించేసరికి కిచెన్‌లో వున్న జయ వడివడిగా వచ్చి తలుపు తీసింది. బయట వాసు కన్పించాడు. "మిమ్మల్ని మా చిన్నమ్మ గారు తొందరగా రమ్మన్నారమ్మా" అని చెప్పి వెళ్ళిపోయాడు. జయ తల్లి శాంతమ్మకి జ్వరంగా వుండటం వల్ల తనే వంట ప్రారంభించింది. ప్రక్క గదిలో పడుకున్న శాంతమ్మ "జయా...వచ్చిందెవరు?" అడిగింది. "వీక్షణ నన్ను అర్జెంట్‌గా రమ్మందట. వాళ్ళ పనబ్బాయిని పంపించింది".**

తన స్నేహితురాలు ఎవ్వరైనా తనను చూడాలనుకున్నప్పుడు, ఎక్కడికైనా వెళ్ళాలనుకున్నప్పుడు తన పని కుర్రాడితో కబురు పంపుతుంది వీక్షణ. ఆ విషయమై ఇప్పుడు అంత అర్జెంటు పని ఏముంటుంది? అని ఆలోచిస్తోంది జయ.

జయ, వీక్షణ మంచి ఫ్రెండ్స్. ఇద్దరూ చిన్నప్పటి నుంచీ క్లాస్‌మేట్స్. ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుండడంతో జయ చదువు మధ్యలో ఆపేసి, తను నేర్చుకున్న టైప్ వల్ల ఓ ప్రైవేటు కంపెనీలో టైపిస్టుగా చేరింది. తండ్రి చనిపోవడం వల్ల, తోడబుట్టిన వాళ్ళు లేకపోవడం వల్ల కుటుంబ భారమంతా తన మీదే పడింది. దీనికంతా ఆపోజిట్ వీక్షణ కుటుంబం. తల్లికి మందులు ఇవ్వడానికి గదిలోకి వెళ్ళింది.

"నువ్వు భోజనం చేసి వెళ్ళు" అంది శాంతమ్మ.

"మధ్యాహ్నం వెళ్తాను" అని చెప్పి తన పనిలో నిమగ్నమైంది జయ. ఇంట్లో అన్ని పనులు చక్కబెట్టి భోజనం చేసేసరికి ఒంటిగంట దాటింది.

"ఇక నేను వెళ్తున్నానమ్మా!" అని తల్లికి చెప్పి వీక్షణ దగ్గరికి బయల్దేరింది. వీక్షణ ఇల్లు పక్క వీధిలోనే వుంది. కొద్ది నిమిషాల్లో అక్కడకు చేరుకుంది. గేటు తీసుకుని ప్రవేశించేలోగానే గార్డెన్‌లో వున్న వాసూ పరుగెత్తుకుంటూ వచ్చి "రండమ్మా! మీరు రాకపోయేసరికి అమ్మాయి గారు అసలు నేను కబురు మీకు చెప్పలేదేమోనని నన్ను తిడుతున్నారు" అన్నాడు. సమాధానంగా చిరునవ్వు నవ్వి లోపలికి వెళ్ళింది. హాల్లో టీవీ చూస్తున్న వీక్షణ, జయను చూసి ఉదయం అనగా కబురు పెడితే ఇప్పుడా రావడం!" అని చిరుకోపంతో ప్రశ్నించింది. "అమ్మకి నిన్నటి నుంచి జ్వరం. మందులు ఇచ్చి వస్తున్నాను" అంది జయ.

"ఉదయం నాకు పెళ్ళి చూపులు జరిగాయి. అందుకని నీకు కబురు పెట్టాను.

"పెళ్ళి చూపులు నీకయితే నేనెందుకు రావడం? నవ్వుతూ అంది.

"ఎందుకేమిటి? నీవు అతడిని చూసి ఎలా వున్నాడో చెప్పడానికి" అంది.

"ఇంతకీ ఆతను నీకు నచ్చాడా? ఏం చదివాడు? ఏం చేస్తున్నాడు? ముందు నీ అభిప్రాయాలకు తగినవాడేనా? ప్రశ్నల వర్షం కురిపించింది జయ.

"నీకు తెలుసుగా జయా! నేను అందంగా వున్నా వ్యక్తిత్వానికే ప్రాధాన్యం ఇస్తాను.

"అంటే అతని వ్యక్తిత్వాన్ని నీవు తెలుసుకున్నావా? ఎలా?"

"వాళ్ళు వచ్చి కాసేపయ్యాక నాన్నగారు ఏమైనా అడగదల్చుకుంటే అడగమన్నారు. మేమిద్దరం మేడ పైకి వెళ్ళాం".

*** *** *** ***

"మీరేం చదివారు?" అడిగింది వీక్షణ.

"కంప్యూటర్ ఇంజనీరింగ్ చేస్తున్నాను హైదరాబాద్‌లో". తరువాత అతని హేబిట్స్, హాబీస్ అడిగింది.

"మరి మీరేం చేస్తున్నారు?" అడిగాడతడు.

"నేను పి.జి. చేశాను. ప్రస్తుతానికి ఖాళీ" అంది.

"ఇంకా నన్ను మీరేమైనా అడగదల్చుకుంటే అడగండి" అన్నాడతడు.

"నాకు పెళ్ళంటే కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి"

"ఏమిటో చెప్పండి".


"కట్నాలు డిమాండ్ చేసే వారంటే ఇష్టం వుండదు. అంటే ఇంత చదివాను కదా! ఇంత కట్నం వస్తుంది అని చెప్పి లెక్కలేసేవారుంటారు. అలా కాకుండా నేను చేసుకోబోయేవాడికీ నాకూ భావసారూప్యం వుందా? లేదా చూసుకుంటాను. డబ్బు కన్నా వ్యక్తిత్వానికి ప్రాధాన్యం ఇచ్చేవాడంటేనే నాకిష్టం" అంది.

"నేనెప్పుడూ కట్నం మీద ఆధారపడి పెళ్ళి చేసుకోవాలనుకోలేదు. ఒక వేళ మా తల్లిదండ్రులకి ఆ అభిప్రాయమున్నా నేను మార్చగలను" అన్నాడు. ఆ మాటలకి వీక్షణ చాలా సంతోషించింది.

*** *** *** ***

"అయితే నీవు కోరుకున్న ఆదర్శ పురుషుడు దొరికాడన్నమాట! సో యువార్ వెరీ లక్కీ" అంది





జయ.

"అమ్మ, నాన్న గారికి కూడా ఈ సంబంధం నచ్చింది. బహుశాః ఎంగేజ్‌మెంట్ వచ్చేవారంలో జరగవచ్చు. అమ్మ, నాన్నగారు అనుకుంటుంటే విన్నాను" అంది.

"అయితే అప్పుడు చూస్తాలే నీ హీరోని".

"ఎంగేజ్‌మెంట్ వాళ్ళ ఇంట్లో జరగాలని పట్టుబట్టారట, అందుకని మేమే వైజాగ్ వెళ్ళాలి"అంది. మాటల్లో ఎంత పొద్దుపోయిందో కూడా చూసుకోలేదు. వీక్షణా వాళ్ళ అమ్మగారు వచ్చి భోజనానికి పిలిచేదాకా టైం తెలియలేదు. ఇద్దరూ భోజనం చేశారు. తర్వాత డ్రైవర్‌ని కేకేసి "అమ్మగారిని వాళ్ళింట్లో దింపిరా" ఆజ్ఞాపించింది.

జయ ఇంటికి వచ్చింది. వైజాగ్‌కి తనతో రావాలని పట్టుపట్టింది వీక్షణ. అమ్మకి నీరసం ఇంకా తగ్గలేదని చెప్పి తను వెళ్ళలేదు. ఒకరోజు జయ పని చేసుకుంటుండగా వెనుక నుంచి వచ్చి జయ రెండు కళ్ళూ మూసింది వీక్షణ.

"ఎవరూ..? కాబోయే పెళ్ళికూతురా?" అంది జయ.

"అప్పుడే మొదలుపెట్టావా తల్లీ! ఇదిగో నీరజ్ ఫొటో" అంటూ జయకిచ్చింది. ఆ ఫొటో చూసిన జయ ఆశ్చర్యపోయింది. అయినా తన ఆశ్చర్యాన్ని బయటికి కన్పించనీయలేదు.



## బిపాషా బసుకు సలహాలు

అమితాబ్ బచ్చన్ కొడుకు అభిషేక్ బచ్చన్‌తో తీయబోయే 'ఆఖరీ మొఘుల్' సినిమాలో హీరోయిన్‌గా పెట్టుకుంటారన్న ఆశతో అందరి ముందూ అన్నీ చూపించాక తీరా ఇప్పుడేమో అసలు ఆ సినిమాయే తీయటంలేదని చెప్పి తనని మోసం చేశారని బిపాషా బసు అనే ఈ ముద్దు ఫావ లబోదిబో మంటోంది. 'కొత్త కాబట్టి గోల పెడుతోంది, అలవాటైతే అంతా మామూలే...!'అని సీనియర్స్ సలహా ఇస్తున్నారు.

'ఎలా వున్నారు?" అడిగింది వీక్షణ.

"బాగున్నారు" అంది నవ్వుతూ. ఇక నేను వెళ్తాను. అమ్మ తొందరగా వచ్చేయమంది నన్ను" అనిచెప్పి వెళ్ళిపోయింది.

ఇంటికొచ్చాక నీరజ్ ఫొటోని తల్లికిచ్చింది. ఆ ఫొటో చూసిన శాంతమ్మ "ఏమిటి? మీ బావ ఫొటో కదా ఇది" అంది.

"అది బావ ఫొటో కాదు. వీక్షణకు కాబోయే భర్తది" సరిచేసి చెప్పింది జయ. ఆ మాటలకు శాంతమ్మ హతాశురాలైంది. తన గదిలోకి వచ్చిన జయకి ఓ ఏడాది క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది.

*** *** *** ***

ఆ రోజు శాంతమ్మ లెటర్ రాస్తోంది.

""అమ్మా.. ఎవరికి లెటర్ రాస్తున్నావు?" అడిగింది జయ.

"మీ మేనత్తకి రాస్తున్నాను". ఆ లెటర్ దేనికోసమో జయకు తెలుసు. తండ్రి జీవించి వున్నప్పుడు తాము మంచి స్థితిలోనే వున్నారు. జయ మేనత్త తన తండ్రితో "అన్నయ్యా..జయని నా కోడలుగా చేసుకుంటాను" అని అంది. ఆ మాటకు నారాయణరావు ఎంతో సంతోషించాడు.తన చెల్లెలైతే తన కూతురును బాగా చూసుకుంటుంది. అంతే కాకుండా అల్లుడు కూడా ఇంజనీర్ కావడంతో వెంటనే ఒప్పుకున్నారు. అప్పటి నుంచి జయని వర్ధనమ్మ "కోడలా" అని పిలిచేది. కొన్నాళ్ళకి తండ్రి చనిపోవటంతో తమ ఆర్థిక పరిస్థితులు బాగా దిగజారాయి. అప్పటి నుంచి వర్ధనమ్మ రాకపోకలు తగ్గించింది. అప్పుడే జయకి తెలిసింది తనమీద మీద ప్రేమ వల్ల కాక తమ ఆస్తి చూసే ఈ పెళ్ళికి వర్ధనమ్మ ఒప్పుకుంధని. కాని శాంతమ్మ ఇదేమీ గమనించలేదు. ఎప్పుడూ లెటర్ రాస్తూ వాళ్ళ యోగక్షేమాలు కనుక్కుంటూనే వుంది. ఈసారి మాత్రం "పెళ్ళి ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాం" అని వ్రాశానని జయకి చెప్పింది. లెటర్ రాసిన ఇరవై రోజులకి రిప్లై వచ్చింది. పోస్ట్‌మేన్ ఇచ్చిన లెటర్‌ని ఎంతో ఆనందంగా అందుకుని విప్పి చదివింది శాంతమ్మ. ఉత్తరంలోని అక్షరమక్షరం ఆమె ముఖంలోని రంగును మార్చేశాయి. ఆమె ఆనందమంతా ఆవిరైపోయింది. తల్లి చేతిలో వున్న ఉత్తరం చూసి "అత్త దగ్గర్నించి వచ్చిందా?" అడిగింది జయ.

"అవును" అని చెప్పి మౌనంగా లోపలికెళ్ళిపోయింది శాంతమ్మ. ఆ ఉత్తరం తీసుకుని చదివింది. దానిలో తన పెళ్ళి విషయం పైగా "జయకి ఇక్కడ సంబంధాలు చూస్తున్నావని రాసింది. ఈ విషయానికి తన తల్లి బాధపడి వుంటుందని గ్రహించింది. ఈరోజుల్లో ఆత్మీయత, ప్రేమల కన్నా డబ్బే కదా ముఖ్యం? పోనీ తన అత్తమాట ఎలా వున్నా తన బావ మనస్తత్వం ఎలాంటిదో తను గుర్తించలేక పోయింది. అతనైనా ఏ ఆస్తి లేని తనని ఎలా చేసుకుంటాడు? అందుకే మంచి ఆస్తి, అంతస్తు .వున్న వీక్షణని ఎంచుకున్నాడు. ఈరోజుల్లో హోదా కదా ముందు ముఖ్యం!.

*** *** *** ***

ఆ రోజే వీక్షణ పెళ్ళి రోజు. వాళ్ళ ఇల్లంతా సందడిగా వుంది. వీక్షణను పెళ్ళికూతురును చేసినప్పటి నుంచి జయ అక్కడే వుంది. రాత్రిళ్ళు మాత్రమే ఇంటికి వచ్చేది. పెళ్ళికొడుకు వాళ్ళకి విడిదింటిగా ఔట్ హౌస్ ఇచ్చారు. వీక్షణ ఫ్రెండ్సంతా వచ్చారు. వాళ్ళందరూ వచ్చినప్పటి నుంచీ ఏవో జోక్స్ వేస్తూనే వున్నారు. వీక్షణ పి.జి. క్లాస్‌మేట్ అయిన షర్మిళ "వీక్షణా..నీకు కట్నం తీసుకునేవారు నచ్చరు కదా! మరి నీకు వున్న అభిప్రాయాలకు తగ్గ వ్యక్తేనా ఈ వుడ్‌బి?" అని అడిగింది.

"నూటికి నూరుపాళ్ళూ!"అంది వీక్షణ.

ఆ మాటకి మరో ఫ్రెండ్ శ్వేత "అయితే అతన్ని తప్పనిసరిగా చూడాల్సిందే" అంది.

"ఎలాగూ కాసేపట్లో చూస్తారు కదా?" అంది జయ.

"అలాక్కాదు, కట్నం లేకుండా ఆదర్శ వివాహం చేసుకుంటున్నాడు కదా! అందుకని అతనికి కంగ్రాట్స్ చెప్పి వద్దాం" అంది. అందరూ బయల్దేరారు. జయ మాత్రం కదలకుండా వీక్షణ కాళ్ళకి పారాణి దిద్దుతోంది.

"జయా..నీవు కూడా మాతో రా..!" అన్నారు.

"ఇంకా గోరింటాకు పెట్టాలి, మీరెళ్ళండి" అంది.

"గోరింటాకు తర్వాత పెడుదువుగాని నీవు వెళ్ళు" అని వీక్షణ అనడంతో ఇక లేవక తప్పలేదు జయకి.

వీళ్ళంతా అవుట్ హౌస్‌కి వెళ్ళేసరికి వాసు బయట కన్పించాడు. షర్మిళ వాసుని పిలిచి పెళ్ళి కొడుకు ఎక్కడున్నాడు?" అడిగింది.

"ఆ గదిలో వున్నారమ్మా" చూపించాడు. గదిలోకి వెళ్ళగానే నీరజ్..పక్కన అతని స్నేహితులూ వున్నారు. వీళ్ళని చూడగానే నీరజ్ లేచి నిల్చున్నాడు. అతని స్నేహితులు బయటికి వెళ్ళిపోయారు.

"మేము వీక్షణ స్నేహితులం" చెపపింది షర్మిళ పరిచయపూర్వకంగా. కూర్చోమని సోఫా చూపించాడు నీరజ్. అందరూ కూర్చున్నారు. అప్పుడు చూశాడు జయని. కొంచెం తత్తరపడ్డాడు. కొద్ది సెకెన్లలో సర్దుకుని "మీ ఫ్రెండ్ పంపించింద మిమ్మల్ని?" అన్నాడు నవ్వుతూ.

"మా ఫ్రెండేమీ పంపలేదు. మేమే వచ్చాము' అంది షర్మిళ.

"అదేం కాదండీ! మీరు కట్నం తీసుకోకుండా మా వీక్షణని పెళ్ళి చేసుకుంటున్నారు కదా! అందుకని కంగ్రాట్స్ చెప్పడానికి వచ్చాము" అంది శ్వేత.

"ఈ రోజుల్లో కట్నాలు తీసుకోకుండా ఎవరూ పెళ్ళి చేసుకోవటం లేదు కదా! రియల్లీ యూ ఆర్ గ్రేట్" అంది షర్మిళ.

"ఈ మాత్రానికేనా?" అన్నాడు.

"అలా మీలా అందరూ అనుకుంటే చాలా బావుణ్ణు" శ్వేత మెచ్చికోలు.

"నాకు మొదటి నుంచి కొన్ని ప్రిన్సిపుల్స్ వున్నాయి. అందులో ఇదొకటి" అన్నాడు.

"మా వీక్షణ చాలా అదృష్టవంతురాలు" మళ్ళీ శ్వేత కితాబు.

"ఇక మేం వెళ్తాం" అని లేచింది షర్మిళ. ఆమెను అనుసరించి బయటికి నడిచారు. బయటికి వచ్చాక ఒక్కసారి వెనక్కి చూసింది జయ. అదే సమయంలో జయ వంక చూసిన నీరజ్ తలదించుకుని లోనికి వెళ్ళిపోయాడు. నీరజ్ ఎంత చక్కగా మాట్లాడాడు. తనకేమీ కట్నం మీద

ఆశ లేదా?" అదే అతని ప్రిన్సిపుల్ అయితే తననే పెళ్ళి చేసుకోవడానికి అభ్యంతరం దేనికి? పైగా తను మేనత్త కూతురు కదా? దాదావు తమి ద్దర్నీ అంతా కాబోయే భార్యాభర్తలు అనుకున్నారు బంధువులంతా. కట్నం లేకుండా చేసుకుంటు న్నానని చెబుతున్నాడే! మరి ఆలెక్కన తననే చేసుకోవాల్సింది. ఇప్పడంతా అతణ్ణి ఆదర్శపు రుషుడని పొగుడుతున్నారు. అయినా వీళ్ళందరూ పైనే ఆలోచిస్తారు. రెండు, మూడు బంగళాలు వుండి, బ్యాంకు బ్యాలెన్స్ కావలసినంత వున్న కలవారి అమ్మాయిని ఏ మనిషయినా ఆదర్శ వివాహం చేసుకోగలడు కట్నం తీసుకోకుండా. వీక్షణ దగ్గరకు వచ్చిన తర్వాత షర్మిళ అంది"నీ వుడ్‌బి లాంటి వాడు మాకు దొరికితే బావుణ్ణు".

"నీకు కావాలంటే వెదుక్కో కానీ ఎవ్వరూ దొరకరు" అంది వీక్షణ నవ్వుతూ. జయకి వీళ్ళ మాటలు వింటుంటే అసహనంగా వుంది. నీరజ్ గురించి అసలు విషయం వీళ్ళకి చెబితే..అయినా వీళ్ళు నమ్ముతారా? నమ్మే పరిస్థితిలో లేరు. వీలైతే సన్మానసభ పెట్టేలా వున్నారు. అయినా జరిగేది తన చిన్ననాటి స్నేహితురాలి పెళ్ళి. ఎంత మౌనంగా వుందామన్నా ఆలోచనలు ఆవేశాన్ని కలిగిస్తున్నాయి. వాళ్ళంతా సరదాగా వుంటే తను సీరియస్‌గా వుంటే బావుండదు. వాళ్ళ మాటలు తనకి రుచించకపోయినా నవ్వుముఖంతో వింటూ వుండిపోయింది.

"ఏమిటి నవ్వుతున్నావు?" అడిగింది వీక్షణ.

"వీళ్ళకి నీ వుడ్‌బి లాంటి వాళ్ళు దొరకాలంటే కొన్ని లక్షణాలు వుండాలి".

"ఏమిటవి?" ఆసక్తిగా అడిగింది షర్మిళ.


"వీక్షణకు వున్న ఆస్తి, అంతస్తులు వుండడమే" మనసులో అనుకుంది.

"ఏవిటో చెప్పావు కాదు. సస్పెన్స్ భరించలేం!" శ్వేత ఒత్తిడి.

"వీక్షణకు వుండే అదృష్టమే మీకూ వుండాలి" అంది. ఆ మాటకు అందరూ నవ్వారు. జయ నోటి నుంచి నిట్టూర్పు వెలువడింది.

## ఇవివి క్రేజు

తెలుగు నిర్మాత, తెలుగు దర్శకుడు, తెలుగు హీరోయన్– ఇలా చాలామందే తెలుగువాళ్లున్నా తీసేది మాత్రం సూర్యవంశ్ అనే హిందీ సినిమా. అందులోనూ బిగ్ బీ గా పిలిచే అమితాబ్ బచ్చన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాని వీలైనంత బాగా తీయడానికి ఇవివి పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. పది కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో తీస్తున్న ఈ సినిమాలోని కొన్ని సీన్ల కోసం మహారాష్ట్ర లోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌ని ఓ పదిహేను రోజుల పాటు పూర్తిగా అద్దెకి తీసుకున్నారట.




# కెశవర్ధిని...
## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె.
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో
కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి
ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ
లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




**కేశవర్ధిని**
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్ మద్రాసు-600 087